నవభూమి
హైదరాబాద్
10 ఫిబ్రవరి,2025 సోమవారం | పేజీలు:8
www.epaper.navabhoomi.in


## బీఆర్ఎస్ ఆధ్వర్యంలో త్వరలో
# బీసీ సభ



హైదరాబాద్, ఫిబ్రవరి 09: బీఆర్ఎస్ ఆధ్వర్యంలో త్వరలో బీసీ సభ నిర్వహిస్తామని ఆ పార్టీ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ ప్రకటించారు. ఈ బీసీ సభకు ముఖ్య అతిథిగా బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ హాజరవుతారన్నారు. కామారెడ్డిలో కాంగ్రెస్ పార్టీ బీసీ డిక్లరేషన్ ప్రకటించిన చోటే ఈ సభను నిర్వహిస్తామని ఆయన స్పష్టం చేశారు. ఆదివారం హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆ పార్టీలోని బీసీ నేతలతో మాజీ మంత్రి కేటీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. బీఆర్ఎస్ బీసీ నేతల సమావేశంలో మాట్లాడి దీనిపై ఓ నిర్ణయం తీసుకుంటామన్నారు. కుల గణన మళ్లీ చేయాలని బీఆర్ఎస్ పార్టీ అభిప్రాయపడుతోందని తెలిపారు. స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని తాము డిమాండ్ చేస్తున్నట్లు ఈ సందర్భంగా ఆయన ప్రకటించారు. బీసీలకు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీల అమలుకై మండల కేంద్రాల్లో బీఆర్ఎస్ పార్టీ ప్రెస్ మీట్లు పెడుతోందన్నారు.

**సీఎం రేవంత్‌కి హరీష్ రావు బహిరంగ లేఖ**

మరోవైపు సిద్దిపేటలో రైతులకు వెంటనే వడ్ల బోనస్ విడుదల చేయాలని సిఎం రేవంత్ రెడ్డిని మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీష్ రావు డిమాండ్ చేశారు. అందులోభాగంగా ఈ అంశంపై సీఎం రేవంత్‌కు హరీష్ రావు బహిరంగ లేఖ రాశారు. ఆ లేఖను విడుదల చేసిన అనంతరం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ.. వడ్లకు బోనస్ విషయంలో రైతుల్ని ప్రభుత్వం మోసం చేస్తుందని మండిపడ్డారు.

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాటలు గొప్పగా ఉన్నాయి.. కానీ అందుకు తగ్గట్లుగా ఆయన చేతలయితే లేవన్నారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి మాటల మనీషా? లేక మోసపు మనీషా అంటూ హరీష్ రావు సందేహం వ్యక్తం చేశారు. బోనస్ డబ్బుల కోసం కలెక్టరేట్, అధికారుల చుట్టూ రైతులను తిరుగుతున్నారని ఈ సందర్భంగా ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతు భరోసా.. రూ. 2 లక్షల రుణ మాఫీ, సన్న వడ్లకు బోనస్ అన్ని మోసాలేనంటూ ఎద్దేవా చేశారు. వరంగల్ రైతు డిక్లరేషన్‌ను పూర్తిగా విస్మరించారంటూ కాంగ్రెస్ ప్రభుత్వంపై ఆయన నిప్పులు చెరి .

రెండో పంటకు పెట్టుబడి లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రూ. 432 కోట్లు బోనస్ బకాయిలు ఉన్నాయని గుర్తు చేశారు. ఉత్తమ్ కుమార్ రెడ్డి మాటలు ఉత్తర కుమార ప్రగల్భాలుగా మారాయంటూ హరీష్ రావు వ్యంగ్యంగా అన్నారు. బిఅర్ఎస్‌ను ఇష్టమొచ్చినట్లు తిడుతున్నావు.. మాకు తిట్టడం రాదనుకున్నారా? అని ప్రశ్నించారు. కానీ తమకు సంస్కారం ఉంది.. మీకు లేదన్నారు. కందులు కూడా ఎకరానికి మూడు క్వింటాళ్ల మాత్రమే కొంటారని.. ఎన్నికల వేళ హామీల కోతలు.. గెలిచాక అమలులో కోతలు అంటు రేవంత్ సర్కార్‌కు చురకలంటించారు.

వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు స్వయంగా రైతు.. ఆయనకు తెలిసే ఇది జరుగుతున్నదా? అంటూ సందేహం వ్యక్తం చేశారు. మేనిఫెస్టోలో కందులకు సైతం రూ. 400 బోనస్ ఇస్తామన్నారని గుర్తు చేశారు. కానీ కందులు రూ.7,550 మద్దతు ధర, ప్రభుత్వం బోనస్‌తో కలిపి రూ.7,950 కి కొనాల్సి ఉందన్నారు. కందులు పండించడం రైతులు చేసిన నేరమా? అని ప్రశ్నించారు. వ్యవసాయ శాఖ అధికారులు క్రాప్ బుకింగ్ చేయక పోతే అ తప్పు రైతులదా? అని సందేహం వ్యక్తం చేశారు. క్రాప్ బుకింగ్‌లో మిస్సింగ్ రైతులకు అనుమతి ఇవ్వాలని అధికారులు కోరితే ప్రభుత్వం మాత్రం స్పందించడం లేదన్నారు. షరతులు లేకుండా మొత్తం కందులు కొనాలని తాము ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామని తెలిపారు. సన్ ఫ్లవర్ రైతుల పరిస్థితి మరింత దారుణంగా ఉందన్నారు. నూనెల వచ్చే పంటలు పండిస్తే.. ప్రభుత్వం వారికి శఠగోపం పెడుతున్నారన్నారు. సన్ ఫ్లవర్ కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయక పోవడంతో రైతులు రూ. 6 వేలకే విక్రయిస్తున్నారని చెప్పారు. విదేశీ మారక నిల్వలను కాపాడుతున్న నూనె రైతులకు ప్రభుత్వం అన్యాయం చేస్తోందన్నారు. ఇది కోతల సర్కారు.. ఎన్నికల ముందు ఆ కోతలు.. ఎన్నికల తరువాత ఈ కోతలంటూ ఎద్దేవా చేశారు. కోతలు, షరతులు లేకుండా రైతులు పండించిన పంట మెత్తం కొనాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు. రైతు భరోసాలో సైతం ఈ సర్కారు కోత పెడుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. సిరిసిల్ల రైతు కనకవ్వకు రూ. 4,650 పడాలి.. కానీ రూ.1,650 మాత్రమే నగదు ఖాతాలో పడిందని.. ఇవేమీ కోతలు అంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఈ సందర్భంగా హరీష్ రావు నిలదీశారు. నవంబర్ 30వ తేదీన సిఎం 2,750 కోట్ల చెక్ మహబూబ్ నగర్‌లో ఇస్తే ఇప్పటి వరకు పైసలు ఎందుకు పడటం లేదని ఈ సర్కార్‌ను ఆయన సూటిగా ప్రశ్నించారు.సీఎం ఏమైనా డమ్మీ చెక్ ఇచ్చారా? అని వ్యంగ్యంగా అడి . రేవంత్ సర్కారు సిత్రాలు.. చాలా ఉన్నాయన్నారు. ఈ రేవంత్ సర్కారుకు వచ్చే ఎన్నికల్లో ఓటమి తప్పదని ఆయన జోస్యం చెప్పారు. కాంగ్రెస్ తాను తవ్వుకున్న గోతిలో తనే పడుతున్నదన్నారు. హర్యానా, మహారాష్ట్ర, డిల్లీ ప్రజలు.. కాంగ్రెస్ పార్టీకి మంగళం పాడరని గుర్తు చేశారు. ఇక్కడ కూడా ఎన్నికలు ఎప్పుడూ వస్తాయా? ఎప్పుడూ కాంగ్రెస్‌ను గాల్లో కలుపుదామనా అని ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. బిఅర్ఎస్‌ది జగమంతా పాలన అయితే, కాంగ్రెస్‌ది సగమంత పాలన అని అభివర్ణించారు. కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల్లో అసంతృప్తి వచ్చిందని.. ఏ పథకమైన అసంపూర్ణమే అంటూ రేవంత్ సర్కార్‌కు మాజీ మంత్రి హరీష్ రావు చురకలంటించారు.

## జర్నలిస్టుల సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలి

4



## అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్ షిప్
# నిధులు విడుదల చేయండి

- పేదలను విద్యకు దూరం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజం



హైదరాబాద్ , ఫిబ్రవరి 9 , నవభూమి ప్రతినిధి- అంబేద్కర్ ఓవర్సీస్ స్కాలర్ షిప్ నిధులు విడుదల చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు విదేశీ విద్యను దూరం చేస్తున్నదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మండిపడ్డారు. ఫీజు రియంబర్స్ మెంట్ నిధులను కూడా విడుదల చేయకుండా ప్రభుత్వం తాత్సారం చేస్తుందని ఎమ్మెల్సీ కవిత గళమెత్తారు. అంబేద్కర్ ఓవర్సీస్ విద్యానిధి పథకం కింద ఎంపికై వివిధ దేశాల్లో చదువుకుంటున్న తెలంగాణకు చెందిన విద్యార్థులతో ఏర్పాటు చేసిన జూమ్ మీటింగ్ లో ఎమ్మెల్సీ కవిత మాట్లాడారు. దాదాపు 200 మంది విద్యార్థులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ. బీఆర్ఎస్ హయాంలో సదుద్దేశంతో కేసీఆర్ ప్రవేశపెట్టిన ఈ పథకాన్ని సీఎం రేవంత్ రెడ్డి నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. పేద విద్యార్థులకు కూడా విదేశీ విద్య అందాలన్నది కేసీఆర్ ఆలోచన అని తెలిపారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ పథకం ఉద్దేశాలకు తూట్లు పొడుస్తున్నదని ధ్వజమెత్తారు. రెండో విడత నిధులను ఎందుకు విడుదల చేయడం లేదు కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పాలని డిమాండ్ చేశారు. పేద విద్యార్థులను ప్రభుత్వం ఎందుకు చులకనగా చూస్తున్నదని నిలదీశారు. స్కాలర్ షిప్ అందక అనేక మంది విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, దానికోసం వేచి చూస్తున్నారని పేర్కొన్నారు. కాంట్రాక్టర్లకు డబ్బులు విడుదల చేస్తున్నారు కానీ విద్యార్థుల చదువుకు బకాయిలు విడుదల చేయడానికి మాత్రం డబ్బులు లేవా అని ప్రశ్నించారు. ఓవర్సీస్ స్కాలర్ షిప్ మాత్రమే కాకుండా ఇతర స్కాలర్ షిప్ లు, ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను కూడా ప్రభుత్వం విడుదల చేయకపోవడం శోచనీయమని విమర్శించారు. కాబట్టి తక్షణమే ప్రభుత్వం మొద్దు నిద్రను వీడి తక్షణమే నిధులు విడుదల చేయాలని ఎమ్మెల్సీ కవిత డిమాండ్ చేశారు. లేదంటే ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ వైఖరిని ఎండకట్టి ముక్కు పిండి నిధులను విడుదల చేయించుకుంటామని హెచ్చరించారు. కాంట్రాక్టర్లకు డబ్బులు విడుదల చేస్తున్నారు కానీ విద్యార్థుల చదువుకు బకాయిలు విడుదల చేయడానికి మాత్రం డబ్బులు లేవాలి ప్రభుత్వం మొద్దు నిద్రను వీడి తక్షణమే నిధులు విడుదల చేయాలి లేదంటే ప్రజాక్షేత్రంలో ప్రభుత్వ వైఖరిని ఎండకట్టి ముక్కు పిండి నిధులను విడుదల చేయించుకుంటామని హెచ్చరిక

## తెలంగాణలో వేడెక్కిన జీహెచ్ఎంసీ రాజకీయం

హైదరాబాద్-నవభూమి: గ్రేటర్ హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ రాజకీయం వేడెక్కింది. మేయర్‌పై అవిశ్వాస తీర్మానానికి కౌంట్ డౌన్ షురూ అయింది. రేపటికి బల్దియా పాలక మండలికి నాలుగేళ్లు పూర్తి అవుతుంది. ఫిబ్రవరి 11 తర్వాత ఏ క్షణమైనా జీహెచ్ఎంసీ మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డిలపై అవిశ్వాసం పెట్టే అవకాశం ఉంది. బీజేపీ తెలంగాణ అధ్యక్షులు కిషన్ రెడ్డితో జీహెచ్ఎంసీ బీజేపీ కార్పొరేటర్లు ఇవాళ (ఆదివారం) సమావేశం అయ్యారు. రెండు రోజుల్లో మాజీ మంత్రి కేటీఆర్‌తో బీఆర్ఎస్ కార్పొరేటర్లు సమావేశం కానున్నారు. మేయర్ విజయలక్ష్మిపై అవిశ్వాసానికి బీఆర్ఎస్ కార్పొరేటర్లు పట్టుబడుతున్నారు. బీజేపీ, బీఆర్ఎస్ కార్పొరేటర్ల సమావేశాలతో కాంగ్రెస్ అలర్ట్ అయింది. ఎల్లుండి మేయర్‌తో కాంగ్రెస్ కార్పొరేటర్లు సమావేశం కానున్నారు. అవిశ్వాస తీర్మానంపై అనుసరించాల్సిన వ్యూహంపై చర్చించే అవకాశం ఉంది. కాగా, మేయర్ గద్వాల విజయలక్ష్మిపై అవిశ్వాస తీర్మానం పెట్టాలని బీఆర్ఎస్ యోచిస్తోంది. తమ పార్టీ తరఫున కార్పొరేటర్‌గా గెలిచి జీహెచ్ఎంసీ మేయర్ పదవిని చేపట్టిన విజయలక్ష్మి.. కాంగ్రెస్‌లోకి మారిన నేపథ్యంలో ఈ ఆలోచన చేస్తోంది. తద్వారా రాజకీయంగా గ్రేటర్ హైదరాబాద్‌పై పట్టు నిలుపుకొనే వ్యూహాలు రచిస్తోంది. ఇందుకు సంబంధించి సాధ్యాసాధ్యాలను పరిశీలిస్తోంది. ఈ మేరకు కొన్ని రోజుల క్రితం జూబ్లీహిల్స్‌లోని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ నివాసంలో గ్రేటర్ పరిధిలోని ఆ పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమావేశమైన విషయం తెలిసిందే. మద్దతు కూడగట్టడంపై కసరత్తు. ఈ సందర్భంగా మేయర్‌పై అవిశ్వాసం విషయంపై సుదీర్ఘంగా చర్చించారు. పార్టీకి ప్రస్తుతం ఉన్న బలం ఎంత? ఇతర సభ్యుల మద్దతు కూడగట్టడం ఎలా? అన్న అంశాలపై ఈ భేటీలో మాట్లాడారు. గ్రేటర్‌పై పట్టు జారలేదన్న సంకేతాలిచ్చేలా అవిశ్వాసం ఉండాలని, ఒకవేళ తగినంత మంది సభ్యుల మద్దతులేక అవిశ్వాసం వీగిపోతే.. ప్రతికూల పరిణామాలు ఉంటాయన్న అభిప్రాయమూ వ్యక్తమైనట్టు సమాచారం. అవిశ్వాసం పెట్టాలా? వద్దా? అన్నదానిపై తుది నిర్ణయం తీసుకుంటామని ఓ ఎమ్మెల్యే తెలిపారు.

# నిరంతరం ప్రజాసేవలోనే మా జీవన విధానం

## మాజీ కౌన్సిలర్ కోమిరెల్లి అనిత సుధాకర్ రెడ్డి



**నాగారం,ఫిబ్రవరి9,(నవభూమి న్యూస్):** నాగారం మున్సిపాలిటీ పాలక మండలి 5సంవత్సరాల పదవి కాలం పూర్తి అయిన సందర్భంగా స్థానిక 9వ వార్డ్ విజయపురి కాలనీలోని వెల్ఫేర్ కార్యాలయ ప్రాంగణంలో ఆదివారం విజయపురి కాలనీ అధ్యక్షులు సత్యంరాజు ఆధ్వర్యంలో స్థానిక 9వార్డు మాజీ కౌన్సిలర్ కోమిరెల్లి అనిత సుధాకర్ రెడ్డి ని స్థానిక కాలనీ వాసులు ఘనంగా సత్కారం చేసి వారు చేసిన సేవలను కొనియాడారు. అనంతరం మాజీ కౌన్సిలర్ మాట్లాడుతూ పదవులకే విరమణ. కానీ ప్రజా సేవలో మేము మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని, గత 5 సంవత్సరాల నుండి మీరు ఇచ్చిన మద్దతుకు సర్వదా రుణపడి ఉంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో విజయపురి కాలనీ అధ్యక్షులు సత్యంరాజు,చెండి శ్రీనివాస్, కె కె రాజు, యాదయ్య, ప్రభాకర్ రెడ్డి,సోమరాజు,నాగ చారి, శ్రీనివాస్, బండార్లంక రామకృష్ణ, గీసా యాదగిరి, రాము, మారేష్,యాకయ్య, కన్నేకంటి సురేందర్ చారీ, జ్ఞానేశరీ,రాజ్య లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు

# సగర కుల ఆత్మీయ సమ్మేళనం

## మన ఆలోచన ప్రధాన కార్యాలయంలో కటకం నర్సింగ్ రావు ఆధ్వర్యంలో సభాధ్యక్షులు వడ్డేపల్లి దశరథ సాగర్




**ఎల్బీనగర్ నవమి ప్రతినిధి-** ఈ కార్యక్రమంలో దొంత ఆనందం మరక సతీష్ సాగర్ అధ్యక్షులు సగర సంగం రంగారెడ్డి జిల్లా ఆలేటి యాదగిరి, అడ్వకేట్, బాల్గూరి అమరేందర్ సాగర్ ఎల్బీనగర్ సగర సంగం అధ్యక్షులు, నగరాల నారాయణ సాగర్ విజ్ఞానంద్ సాగర్ వడ్డేపల్లి వెంకటేశ్వర్లు సాగర్ నంగునూరు సురేష్ సాగర్ సగర కుల మేధావులు విద్యావేత్తలు ఈసీ ఉద్యమకారులు తదితరులు పాల్గొన్నారు

# దాక్షాయని కంచి మందిర్ ఘనంగా ప్రారంభోత్సవం

## జిహెచ్ఎంసి ఫ్లోర్ లీడర్, మన్సూరాబాద్ డివిజన్ కార్పొరేటర్ కొప్పుల నరసింహారెడ్డి హాజరు

**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి-** వనస్థలిపురం డి మార్ట్ ఎదురుగా దాక్షాయని కంచి మందిర్ ఘనంగా ప్రారంభోత్సవం జరిగినది కార్పొరేటర్ మాట్లాడుతూ మా పరిసర ప్రాంత ప్రజలకు ఇంత చక్కటి వస్త్రాలయమును ప్రారంభించినందుకు యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలియజేశారు సరసమైన ధరలకు అందించి మా డివిజన్ ప్రజల మన్ననలు పొందాలని కొనియాడారు ఈ కార్యక్రమంలో యాజమాన్యం మేనేజర్ రాము పాల్గొన్నారు



# నాలో ఊపిరి ఉన్నంతవరకు బీసీల కోసమే నా త్యాగం

- ■ కటకం నర్సింగ్ రావు మన ఆలోచన వ్యవస్థాపకులు
- ■ సభా అధ్యక్షులు బచ్చన బోయిన శ్రీనివాస్ యాదవ్



**ఎల్బీనగర్ నవభూమి ప్రతినిధి-** మన ఆలోచన ఆధ్వర్యంలో, 1వ తారీకు నుండి 9వ తారీకు వరకు, జరిగిన వివిధ కుల సంఘా ల ఆత్మీయ సమ్మేళనంలో భాగంగా, ఈరోజు నాగోల్‌లోని, మన ఆలోచన ప్రధానకార్యాలయలో, మన ఆలోచన వ్యవస్థాపకులు కటకం నర్సింగ్ రావు అధ్వర్యంలో జరిగిన, యాదవ కులస్తుల ఆత్మీయ సమ్మేళనం నర్సింగ్ రావు మాట్లాడుతూ రంగు రుచి వాసన లేని సిద్ధాంతంతో ముందుకు వెళుతున్న మన ఆలోచన సమాజంలో బిక్కు బిక్కు మంటూ జీవిస్తున్న జాతులను ఏకం చేయడమే మన ఆలోచన ,యాదవులు మాట్లాడినప్పుడు నాకు ఎంతో సంతోషం కలిగింది యాదవులు వాలీ వంశీయులు ఒక పద్ధతిలో క్రమశిక్షణకు మారుపేరుగా ఉంటారు అని కొనియాడారు ఉత్తర ప్రదేశ్ లో ములాయం సింగ్ యాదవ్ ముఖ్యమంత్రిగా కొనసా ఇక్కడ జీవనం కొనసాగిస్తున్న యాదవులను లీడర్లుగా తయారు చేయడమే నా ముఖ్య ఉద్దేశం గ్రామస్థాయి నుంచి విస్తృత పరిచే విధంగా ఉత్పత్తి కేంద్రంగా మన ఆలోచన ఎదగబోతుంది భిన్న సంస్కృతులకు తెలంగాణ ఉదాహరణ నాలుగు ఐదు కులాల ఐక్యతతో రాజ్యాధికారం దిశగా అడుగులు వేయవచ్చు అని తెలియజేశారు జమ్మూ కాశ్మీర్ ఉద్యమంలో పాల్గొన్నాను అనేక ఉద్యమ కార్యక్రమాలను చేపట్టి 2003 సంవత్సరంలో మన ఆలోచనకు నాంది పలికాను నా కంఠం లో ఊపిరి ఉన్నంతవరకు బీసీల కోసమే అని తెలియజేశారు ఈ కార్యక్రమంలో పోలె బోయిన సత్తయ్య యాదవ్ సభా అధ్యక్షులు బచ్చనబోయిన శ్రీనివాస్ యాదవ్ పోలె బోయిన సత్తయ్య యాదవ్ ప్రతేక ఆహ్వానితులు :- కదిరే కృష్ణ యాదవ్ లిపిల్లి రాజు జాతీయ అధ్యక్షులు సోషల్ జస్టిస్ పార్టీ డా ఆవుల వెంకట్ యాదవ్ , పిల్లి వెంకటేష్ యాదవ్ బాసబోయిన లింగస్వామి యాదవ్ కన్నీబోయిన సత్తయ్య యాదవ్ చిమల శ్రీనివాస్ యాదవ్ , వాసు యాదవ్ బాలరాజ్ యాదవ్ , దామోదర్ యాదవ్ , బొల్లిగార్ల వీరాంజకనేయులు యాదవ్ యాదవ కుల మేధావులు, విద్యావేత్తలు, బీసీ ఉద్యమ కారులు పాల్గొనడం జరిగింది

# స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం చట్టబద్ధమైన రిజర్వేషన్లు కల్పించాలి

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, నవభూమి ప్రతినిధి-** మేకపోతుల నరేందర్ గౌడ్ రాష్ట్ర అధ్యక్షులు తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం, బీసీలకు 42 శాతంచట్టబద్ధమైన రిజర్వేషన్లు రాజ్యాంగ బద్దంగా కల్పించాలి కామారెడ్డి డిక్లరేషన్ తూచా తప్పకుండా అమలుచెయ్యాలి, జాతీయ కాంగ్రెస్ పార్టీ నాయకుడు రాహుల్ గాంధీ బీసీల కోసం పార్లమెంట్ లో గళం ఎత్తుతుంటే సామాజిక న్యాయం కోసం పోరాటం చేస్తుంటే తెలంగాణ రాష్ట్రం లో జరిగే కులగణన దేశంలోనే ఆదర్శంగా ఉంటుంది అని రాహుల్ గాంధీ కాంగ్రెస్ అధిష్టానం నమ్మకం పెట్టుకుంటే వారి నమ్మకాలపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జాతీయ కాంగ్రెస్ ఆశలపై నీళ్లు చల్లారు, తెలంగాణ రాష్ట్రం లో జరిగిన కులగణన లో ఉద్దేశపూర్వకంగానే, 7 శాతం ఉన్న అగ్ర కులాల జనాభా 17 శాతం అని ఎక్కువగా చూపించారు, చట్టవ్యతిరేకమైన ఈ డబ్ల్యూ ఎస్ రిజర్వేషన్లను క్రమబద్దీకరణ కోసమే మోస పూరిత లెక్కలు చూపించారు,2014లో జరిపిన సమగ్ర కుటుంబ సర్వే, ప్రకారం 57 శాతంబీసీలు ఉన్నారు అని తేలింది, శ్రీకృష్ణ కమిటీ నివేదికల ఆధారంగా బీసీలు 56 శాతంగా తెలంగాణ రాష్ట్రం లో ఉన్నారు అని చెప్పింది, బీహార్, కర్ణాటక అనేక సర్వేలు బీసీలను 60 శాతంపైగా తేల్చాయి కానీ తెలంగాణా రాష్ట్రంలో రేవంత్ సర్కార్ మాత్రం బీసీలను 46 శాతంగా చూపించే ప్రయత్నం చేసింది కుట్ర జరుగుతోందని బీసీ ప్రజలు ఏకదాటి పైకివచ్చి రాష్ట్ర ప్రభుత్వం పై పోరాడారు,ప్రభుత్వం ఇప్పటికైనా కళ్లు తెరిస్తే బాగుంటుంది,అని హెచ్చరించారు తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్, ఈ కార్యక్రమంలో, ఓయూ జాక్ ఛైర్మెన్ పాలడుగు శ్రీనివాస్, నగిరి ప్రవీణ్ కుమార్, వంగర సిద్దార్థ, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర శ్రీహరి గౌడ్, పేదల రిజర్వేషన్ పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు గణపతి బిక్కు మాత్రే మహరాజ్,రాష్ట్ర బీసీ మహిళ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కొండపల్లి రజిత పటేల్, గ్రేటర్ హైదరాబాద్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు సరిత ముదిరాజ్, అంబాదాస్ ముదిరాజ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది దూదేకుల సోఫీ, నవాజ్, పి. సాయిలు, %జూ%. పందరి గ్రామ సభ్యులు పాల్గొనడం జరిగింది



# టిపిసిసి అధ్యక్షుని కలిసిన మేకపోతుల





**హైదరాబాద్, ఫిబ్రవరి 9, నవభూమి ప్రతినిధి-** టీపీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ని హైదర్ గూడ ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్ లో కలిసిన తెలంగాణ రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు మేకపోతుల నరేందర్ గౌడ్ వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిపేస్టోలో ప్రకటించినట్లుగా కాంగ్రెస్ జాతీయ నాయకులు పార్లమెంట్ పక్ష నేత రాహుల్ గాంధీ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సామాజిక న్యాయ సాధన ఆలోచన మేరకు

1)స్థానిక సంస్థల్లో, గ్రామ పంచాయతీ, మండల పరిషత్, జిల్లా పరిషత్,మునిసిపాలిటీలలో బీసీలకు 42 శాతంరిజర్వేషన్లు కల్పిచాలి.

2) కామారెడ్డి డిక్లరేషన్ ను అమలు చేయాలి

3)ఎమ్మెల్సీ గ్రాడ్యుయేట్స్ టీచర్లు ఎన్నికల్లో బీసీ అభ్యర్థులకు టికెట్స్ కేటాయించాలి

4)మహాత్మా జ్యోతిరావు పూలే ఓవర్సిస్(బీసీ విదేశీ విద్యానిది స్కిం) గత ప్రభుత్వం నుంచి పెండింగ్ లో ఉన్న నిధులు వెంటనే విడుదల చెయ్యాలి.

5)బీసీ విద్యార్థుల ఫీజు రిఅంబేర్స్మెంట్, స్కాలర్షిప్స్ పెండింగ్ బకాయిలు వెంటనే రేలీజ్ చెయ్యాలి,

6) రాష్ట్రంలోనీ కాంట్రాక్టుల్లో 42 శాతం బీసీ లాకు కేటాంచాలి. అనేక సమస్యలు పై పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ కు వినతిపత్రం సమర్పించారు

ఈ కార్యక్రమంలో " పేదల రిజర్వేషన్ పోరాట సమితి" రాష్ట్ర అధ్యక్షులు గిరగాని భిక్షపతి గౌడ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర శ్రీహరి గౌడ్, రాష్ట్ర కార్యదర్శి తౌటం సత్యం నేత, మహేష్ ముదిరాజ్ ,రాకేష్ యాదవ్ , అభిషేక్ పటేల్, సలీమ్ పైల్మాన్, లక్మి ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు

# రాజయోగ ధ్యానం ప్రశాంతంగా ఉంచి, ఒత్తిడిని తగ్గించడానికి సాధనం - ఎమ్మెల్యే కె.పి.వివేకానంద్



**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 9:(నవభూమి ప్రతినిధి)** ప్రగత్ నగర్ పరిధిలోని రాఘవేంద్ర హోమ్స్‌లో ప్రజాపిత బ్రహ్మకుమారీస్ సంస్థ ఆధ్వర్యంలో నూతన రాజయోగ మెడిటేషన్ సెంటర్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే శ్రీ వివేకానంద ఈ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీ కె.పి. వివేకానంద మాట్లాడుతూ రాజయోగ ధ్యానం మన మనస్సును ప్రశాంతంగా ఉంచి, ఒత్తిడిని తగ్గించడానికి ముఖ్యమైన సాధనం. సమాజంలో నీతి, శాంతి, సామరస్యాన్ని నెలకొల్పడంలో బ్రహ్మకుమారీస్ చేస్తున్న కృషి అభినందనీయమైనది"అని పేర్కొన్నారు. బ్రహ్మకుమారీస్ సీనియర్ గైడ్‌లు రాజయోగ ధ్యానానికి సంబంధించిన వివరణాత్మక వివరాలను అందించి, ధ్యానం ద్వారా ఆధ్యాత్మిక పురోగతి, మానసిక ప్రశాంతత, ఆరోగ్యకరమైన జీవన విధానంపై పలు విషయాలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మరియు నాయకులు జస్వంత్, సాంబశివారెడ్డి, అజయ్ చౌదరి, స్వామి, బిక్షపతి, వై ఎస్ ఆర్, ముత్యాలు, మహిళా నాయకులు అర్పిత ప్రకాష్, లలితా రెడ్డి, పద్మ బ్రహ్మకుమారీస్ దిల్ రెడ్డి బయ్య, రాజ యోగిని బి.కె. సరోజినీ, రాజ యోగిని బి.కె. జ్యోతి, బి.కె. గణేష్, బి.కె. నాందేవ్, బి.కె. నరేందర్ సభ్యులు పాల్గొన్నారు

# సురారం శ్రీ కట్ట మైసమ్మ తల్లి జాతరలో పాల్గొన్న ఎమ్మెల్యే కేపి వివేకానంద

**కుత్బుల్లాపూర్- ఫిబ్రవరి 9: (నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గంలోని సూరారం గ్రామంలో జరిగిన శ్రీ శ్రీ శ్రీ కట్ట మైసమ్మ తల్లి జాతర సందర్భంగా, బి.ఆర్.ఎస్. పార్టీ విప్, ఎమ్మెల్యే శ్రీ కే.పి.వివేకానంద అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో స్థానిక







# ఇండిస్ వన్ సిటీ గేటెడ్ కమ్యూనిటీలో నూతన రక్షిత ప్రహరీ గోడ ప్రారంభించిన వద్దేపల్లి

- సమస్యను పరిష్కరించి ప్రహరీ గోడ నిర్మాణానికి సహకరించిన రాజేశ్వరరావుకు ధన్యవాదాలు తెలియజేసిన ఇండిస్ వన్ సిటీ కమిటీ సభ్యులు





**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 09, (నవభూమి ప్రతినిధి) :** కేపీహెచ్ బీ కాలనీ 5వ ఫేజ్లో గల ఇండిస్ వన్ సిటీ గేటెడ్ కమ్యూనిటీలో నూతన రక్షిత ప్రహరీ గోడ ను ఆదివారం బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వద్దేపల్లి రాజేశ్వరరావు పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా వద్దేపల్లి రాజేశ్వరరావు మాట్లాడుతూ గత కొంత కాలంగా ప్రహరీ గోడ నిర్మాణంలో కొన్ని సమస్యలు తలెత్తగా అట్టి సమస్యను తన దృష్టికి తీసుకవచ్చారన్నారు. కాగా ఇరు వర్గాలను పిలిచి సయోధ్య కుదిర్చి, సమస్యను పరిష్కరించి ప్రహరీ గోడ నిర్మాణానికి సహకరించిన వద్దేపల్లి రాజేశ్వరరావుకు ఇండిస్ వన్ సిటీ కమిటీ సభ్యులు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కెపిహెచ్బి డివిజన్ బిజెపి కంటెస్టెంట్ కార్పొరేటర్ ప్రీతం రెడ్డి, ఇండీస్ వన్ సిటీ చైర్మన్ రాచ వెంకీ, కార్యదర్శి ఏచూరి రవి, కోశాధికారి నవనీత్ మెహతా, డైరెక్టర్స్ రాణి, శ్రీవిద్య, మీనా రెడ్డి, వెంకట్ నాయుడు, నరసింహారావు, పట్టాభి సుధాకర్ పాల్గొన్నారు

# రియల్ ఎస్టేట్ రంగంలో కాంగ్రెస్ డిజాస్టర్

- మాజీ మంత్రి హరీష్ రావు ఫైర్

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, నవభూమి ప్రతినిధి–** మొన్న కొంపల్లిలో రాయల్ ఎస్టేట్ వ్యాపారి వేణుగోపాల్ రెడ్డి ఆత్మహత్య, నేడు ఆదిభట్లలో నరసింహ గౌడ్ ఆత్మహత్య. రైతన్నలు, నేతన్నలు, ఆటో డ్రైవర్లతో మొదలైన ఆత్మహత్యల పరంపర రియల్ ఎస్టేట్ రంగానికి చేరడం దురదృష్టకరం. కాంగ్రెస్ పాలన పాపం అన్ని రంగాలకు శాపంగా మారింది. ఎంతోమంది కుటుంబాల్లో తీరని శోకాన్ని మిగుల్చుతున్నది. గతం ఎంతో ఘనం.. భవిష్యత్తు ప్రశ్నార్థకం.. అన్నట్లుగా హైదరాబాద్ రియల్ ఎస్టేట్ పరిస్థితిని మార్చింది కాంగ్రెస్ ప్రభుత్వం. తెలంగాణ గ్రోత్ ఇంజన్ అయిన హైదరాబాద్ అభివృద్ధికి అడ్డుగా నిలిచింది కాంగ్రెస్ ప్రభుత్వం.గడిచిన ఏడాదిన్నరగా హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం కుదేలైందని పలు సర్వే సంస్థలు స్పష్టం చేస్తున్నా రాష్ట్ర ప్రభుత్వం ఏలాంటి నష్ట నివారణ చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటు.నిజాన్ని దాచిపెడుతూ హైదరాబాద్ రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధి దిశలో వెళ్తుంది అంటూ మేకపోతు గాంభీర్యం ప్రదర్శించడం తప్ప చేస్తుందేమీ లేదు. రియల్ ఎస్టేట్ రంగం నుండి వచ్చిన రేవంత్ రెడ్డి .. మీకు ఈ విషయాలు ఎందుకు అర్థం కావడం లేదు. హైదరాబాద్ బాగుంటేనే, తెలంగాణ బాగుటుంది, అభివృద్ధి సాధ్యం అవుతుందన్న విషయం మీకు తెలియదా? హైడ్రా, మూసి, ఫార్మా సిటీ, మెట్రో లైన్ మార్పు వంటి అంశాల్లో మీ అనాలోచిత నిర్ణయాలు, రియల్ ఎస్టేట్ రంగంలో డిజాస్టర్ ను తెచ్చాయి. రియల్ ఎస్టేట్ రంగంలో జరుగుతున్న ఆత్మహత్యలకు మీరే బాధ్యులు. మీరే మున్సిపల్ మంత్రిగా ఉన్నారు, మీరే ముఖ్యమంత్రిగా ఉన్నారు. భేషజాలకు పోకుండా ఆత్మ విమర్శ చేసుకోండి. ఇప్పటికైనా మేల్కోకపోతే పదేళ్లుగా పురోభివృద్ధిలో ఉన్న తెలంగాణ, తిరోగమనం బాట పట్టే ప్రమాదం ఉంది. ఇంటి పెద్దను కోల్పోయి పుట్టెడు దుఃఖంలో ఉన్న నరసింహ గౌడ్ కుటుంబాన్ని ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం.



# జర్నలిస్టుల సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలి

- సమస్యలపై పోరాడే ఏకైక సంఘం టీడబ్ల్యూజేఎఫ్
- ఫెడరేషన్ బలోపేతానికి సమష్టిగా కృషి చేయాలి
- సంఘానికి సభ్యత్వమే కీలకం
- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య





**నిజామాబాద్, ఫిబ్రవరి 9, నవభూమి ప్రతినిధి–** రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టుల సమస్యలపై పోరాటాలకు సిద్ధం కావాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. రాబోయే రోజుల్లో జర్నలిస్టులకు మరిన్ని గడ్డ పరిస్థితులు ఏర్పడే ప్రమాదముందని, ఈ విషయంలో జర్నలిస్టులు అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు. సమస్యలపై పోరాటాలు చేసేందుకు ఫెడరేషన్ నాయకత్వం సిద్ధం కావాలని సూచించారు. ఆదివారం నిజామాబాద్ పట్టణంలో జరిగిన టీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మామిడి సోమయ్య మాట్లాడుతూ, రాష్ట్రంలో గానీ,దేశంలో గానీ రాను రాను జర్నలిస్టుల హక్కులు హరింపబడుతున్నాయని, పాలకులు ఏ ఒక్క సమస్యను పరిష్కరించకుండా దాటవేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత రెండు సార్లు అధికారంలో కొనసాగిన గత ప్రభుత్వాలు జర్నలిస్టుల సమస్యలను పూర్తిగా విస్మరించి తీరని అన్యాయం చేసిందని, ప్రస్తుత ప్రభుత్వం కూడా అదే బాటలో నడుస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాది గడిచినా జర్నలిస్టులకు కనీసం కొత్త అక్రెడిటేషన్ కార్డులు,హెల్త్ కార్డులు ఇవ్వలేక పోయిందని, జీవో 239 సమీక్ష పేరుతో కమిటీ వేసి కాలయాపన చేస్తుందని విమర్శించారు. జర్నలిస్టులకు ఇండ్ల స్థలాలు, పెన్షన్ స్కీం, హెల్త్ కార్డులు, దాడుల నివారణకు ప్రత్యేక కమిటీలు, జర్నలిస్టుల రక్షణకు ప్రత్యేక చట్టం తదితర డిమాండ్ల సాధనకై ఫెడరేషన్ ఆధ్వర్యంలో బలమైన ఉద్యమాలు చేయాలని మామిడి సోమయ్య పిలుపునిచ్చారు. ఫెడరేషన్ నిజామాబాద్ జిల్లా మాజీ అధ్యక్షుడు, నేషనల్ కౌన్సిల్ సభ్యుడు కుంచం శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పులిపలుపుల ఆనందం, బండి విజయ్ కుమార్, కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ లు మాట్లాడుతూ, ఫెడరేషన్ బలోపేతానికి ప్రతి జిల్లా, నియోజకవర్గాల్లో జర్నలిస్టులంతా కలిసిరావాలని, సభ్యత్వ నమోదు ద్వారా సంఘాన్ని బలోపేతం చేసి ఉద్యమాల్లో భాగస్వాములు కావాలని కోరారు.

**అడ్ హాక్ కమిటీ ఎన్నిక–** తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) నిజామాబాద్ జిల్లా అడ్ హాక్ కమిటీ ఏకగ్రీవంగా ఎన్నిక్కైంది. కన్వీనర్‌గా కుంచం శ్రీనివాస్(ప్రజా జాగృతి), కో–కన్వీనర్లుగా పానుగంటి శ్రీనివాస్(జన ప్రజావాణి), రామచంద్రారెడ్డి (సాక్షి), కోరి రాకేష్ (ఆంధ్రజ్యోతి), రాజేందర్ (నమస్తే తెలంగాణ), లక్ష్మణ్, అనిత (నవ తెలంగాణ), పరమేశ్వర్ (ప్రజాదర్బార్),శ్రీకాంత్ (ఆదాబ్ హైదరాబాద్), రాజేందర్ పటేల్, టి. రాజేష్ తదితరులు ఎన్నికయ్యారు. అడ్ హాక్ కమిటీ ఆధ్వర్యంలో జిల్లాలోని అన్ని నియోజకవర్గాలు, మండలాల్లో సభ్యత్వ నమోదు ప్రక్రియను త్వరితగతిన పూర్తి చేసి జిల్లా మహాసభ, నూతన కమిటీ ఎన్నిక ప్రక్రియను జరపాలని సమావేశం తీర్మానించింది

# శ్రీశ్రీశ్రీ భ్రమరాంబా మల్లికార్జున రేణుక ఎల్లమ్మ తల్లి ఆలయ వార్షికోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కె.పి.వివేకానంద





**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 9:(నవభూమి ప్రతినిధి)** నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో 30వ డివిజన్‌లో ఏనుగుల వారి కుటుంబ సభ్యులు ఆద్వర్యంలో శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయ 124వ వార్షికోత్సవం సందర్భంగా నిర్వహించిన వార్షికోత్సవ వేడుకలకు ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ , మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్ ముఖ్య అతిధులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు లీడర్ నర్సింహా రెడ్డి, మాజీ కార్పొరేటర్లు బొర్రా దేవి చందు ముదిరాజ్ పెద్దిరెడ్డి సుజాత, మాజీ కోఆప్షన్ సభ్యులు ఏనుగుల అభిషేక్ రెడ్డి, చంద్రగిరి జ్యోతి సతీష్, నాయకులు సాంబాశివా రెడ్డి, దశరథ్, ముత్యాలు, దండుగుల స్వామి, ఏనుగుల రాజశేఖర్ రెడ్డి, విష్ణు, ఎన్ఎంసి మహిళా అధ్యక్షురాలు అర్పిత ప్రకాష్, ఆలయ కమిటీ సభ్యులు ఏనుగుల కృష్ణ రెడ్డి, ఏనుగుల నర్సింహా రెడ్డి, ఏనుగుల సతి రెడ్డి, భక్తులు పాల్గొన్నారు

# ఎంపీ వద్దిరాజుకు ఆహ్వానం



**హైదరాబాద్, ఫిబ్రవరి 90 , నవభూమి ప్రతినిధి-** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను తెలంగాణ ఉద్యమకారులు రాహూల్ దేశ్ పాండే కలిసి తన కుమారుడి పెళ్లికి రావలసిందిగా కోరుతూ శుభలేఖ అందజేశారు. రాహూల్ దేశ్ పాండే-మీరాల పెద్ద కుమారుడు ప్రఫుల్ దేశ్ పాండే పెళ్లి ధూళిపాళ హరి-వసంత కుమారిల కనిష్ఠ పుత్రిక నాగకృతితో ఈనెల 23వతేదీ ఆదివారం ఉదయం 10:22గంటలకు హైదరాబాద్ ఉప్పల్ మినీ శిల్పారామం పార్కులో జరుగుతుంది.ఈ పెళ్లికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాల్సిందిగా ఎంపీ రవిచంద్రను కోరుతూ రాహూల్ దేశ్ పాండే ఆహ్వానించా

# జాతర కన్వెన్షన్ హాల్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే వివేకానంద్

**కుత్బుల్లాపూర్ - ఫిబ్రవరి 9:(నవభూమి ప్రతినిధి)** జీడిమెట్ల డివిజన్‌లోని గోదావరి హోమ్స్, సుచిత్ర రోడ్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన జాతర కన్వెన్షన్ హాల్" ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఎమ్మెల్యే వివేకానంద ముఖ్య అతిథిగా పాల్గొని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ఈ ప్రాంతంలో అత్యాధునిక సౌకర్యాలతో కూడిన ఈ కన్వెన్షన్ హాల్ ప్రారంభం కావడం హర్షణీయమైన విషయమని. పెళ్లిళ్లు, శుభకార్యాలు, ఇతర కార్యక్రమాల కోసం ఇది ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుంది. ఇలాంటి ఆధునిక వేదికలు అభివృద్ధి చెందడం ద్వారా ప్రజలకు మెరుగైన సేవలు అందుబాటులోకి వస్తాయి. సమర్థవంతమైన పద్ధతిలో ఈ హాల్ నిర్వహణ సాగించాలని నిర్వాహకులను అభినందిస్తున్నాను అని అన్నారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కుంట సిద్ధిరాములు, సుధాకర్ గౌడ్, సమ్మయ్య నేత, నరేందర్ రెడ్డి, కాలే నాగేష్, కాలే గణేష్, బాల మల్లేష్ నిర్వాహకులు, బంధు మిత్రులు పాల్గొన్నారు

# ఎస్సీ వర్గీకరణ చేస్తానని మాట ఇచ్చి నిలబెట్టుకున్న ధీరుడు రేవంత్

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, నవభూమి ప్రతినిధి-** ఎస్సీ వర్గీకరణ చేస్తానని మాట ఇచ్చి నిలబెట్టుకున్న ధీరుడు రేవంత్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ఆల్ ఇండియా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు ఉసురు పాటి బ్రహ్మయ్య మాదిగ చెప్పారు సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్గీకరణ జరిగిన సంతోషం లేకుండా మందకృష్ణ మాదిగ చేస్తున్నారని విమర్శించారు ఆయన తీరు ముఖ్యమంత్రిని అవమానించేలా ఉందని ఆయన అన్నారు ప్రభుత్వం చేసిన పనిని స్వాగతిస్తూ కోరాల్సి వస్తుందని పోయి లోపాలు ఎత్తిచూపుతో మాదిగల్లోని ఆనందాన్ని నీరు తున్నారని ఆయన విమర్శించారు 15% శాతం ఉన్న మాళ్లకు ఐదు శాతం ఇచ్చారని 32 లక్షలు ఉన్న మాదిగలకు 11 శాతం ఇవ్వాలని ఏ లెక్క అడుగుతున్నారో మందకృష్ణ మాదిగ ప్రశ్నించారు మందకృష్ణ మాదిగ బిజెపిని అడ్డుపెట్టుకొని కాంగ్రెస్ను ఇబ్బందికర పరిస్థితిలో నిట్టాలని ఆలోచనలో ఉన్నారని ఆయన చెప్పారు వర్గీకరణ ఉద్యమంలో అసలు బాసిన వారి గుర్తుగా అమరవీరుల స్తూపం ఏర్పాటు చేయాలని ఆయన అన్నారు అమరవీరుల కుటుంబానికి ఇల్లు ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు ప్రొఫెసర్ ముత్తయ్య మాట్లాడుతూ అమరవీరులను గుర్తుంచుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని ఆయన అన్నారు ఎమ్మార్పీఎస్ నేతలు డాక్టర్ మల్లేష్ గణేష్ మాదిగ సాలెం రాజ్ ఆనంద్ విజయ్ శ్రీధర్ తదితరులు పాల్గొని ప్రసంగించారు



# ప్రజా పోరాటాల ద్వారానే హక్కులు సాధించుకుంటాం

■ **సీనియర్ జర్నలిస్టు ఆస శ్రీరాములు**



**కంటోన్మెంట్ ,నవభూమి ప్రతినిధి , ఫిబ్రవరి 9 :** ప్రజా పోరాటాల ద్వారానే హక్కులు సాధించుకుంటామని సీనియర్ జర్నలిస్ట్ అస శ్రీరాములు చెప్పారు . ఆదివారం లోతు కుంటలోనే అంబేద్కర్ విగ్రహానికి 101 వ వారం జ్ఞానమాల కార్యక్రమంలో పాల్గొన్నారు. విశ్వ రత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం మాట్లాడారు హక్కులను పోరాడి సాధించుకోవాల్సిందేనని దానికి ప్రజా పోరాటమే ముఖ్యమని ఆయన చెప్పారు. ఇప్పటివరకు ప్రజల కోసం హక్కులు ఎవరు కల్పించలేకపోయారని వారి వారి అవసరాల మేరకు మాత్రమే హక్కులు కల్పిస్తామని హామీలు ఇచ్చారని . కానీ నిజంగా ప్రజలకు అవసరమైన హక్కులను కల్పించడంలో ప్రభుత్వాలన్ని విఫలమవుతున్నాయని ఆయన చెప్పారు . ప్రజలు తమ తమ హక్కులను పొందాలంటే ప్రజా పోరాటమే చేయాలని ఆయన చెప్పారు . కార్యక్రమంలో జ్ఞానా మాల కమిటీ సభ్యులు పులి అనంతరా, అస శ్రవణ్ కుమార్ లు పాల్గొన్నారు.

**ఆనంద్ బాగ్ చౌరస్తాలో 175 వ వారం జ్ఞానా మాల**

మల్కాజ్గిరి సర్కిల్ ఆనంద్ బాగ్ చౌరస్తాలో 17వ వారం జ్ఞానమాల కార్యక్రమాన్ని ప్రభుద్ధ భారత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో దుర్గాప్రసాద్ ,వెంకట్ రావు , ప్రసాద్ రావు కొలిపాక రామ్ మోహన్, రాజయ్య ,జై రామ్ నాయక్ , జస్వంత్ ,కొలిపాక రవి కుమార్ లు పాల్గొన్నారు

**ఓల్డ్ ఆల్వాల్ అంబెడ్కర్ నగర్‌లో 89 వ వారం జ్ఞానమాల**

ఆదివారం రోజు పాతఅల్వాల్ లొ మహాత్మ జ్యోతిబా పూ లే, బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహల దగ్గర,అణగారిన ప్రజల హక్కుల పోరా ట కమిటి,తెలంగాణ అంబేద్కర్ యువ జన సంఘం,గద్దర్ అభిమానుల సంఘం జజ్జనక కళా మండలి,ఆధ్వర్యంలొ 89వ జ్ఞాన మాల కార్యక్రమం జరిగింది. వచ్చిన పెద్దలు మహనీయులను కీర్థిస్తూ మాట్లాడినారు.ఈ జ్ఞాన మాల కార్యక్ర మానికి సి.యల్.యాదగిరి,జి.రాజయ్య, సి.యల్.కృష్ణా,రైల్వే బాలరాజ్, డప్పు ఆనంద్, మూర్తి, రాజు, ఎల్లమయ్య, ఐలయ్య, కే.శ్రీనివాస్. కే.పీ.చందర్, దోసల రవి,కే.రమేశ్.నరసింహ,రమేశ్ ముది రాజ్.లు పాల్గొన్నారు.







**యాప్రాల్‌లో 55 వ వారం జ్ఞానమాల**

ఆదివారము యాప్రాల్ అంబేద్కర్ సంఘము ఆధ్వర్యంలో 59 వ ఆదివారం జ్ఞానమాల కార్యక్రమం అధిక సంఖ్యలో వచ్చిన సంఘ సభ్యులు అభిమానులతో విజయవంతముగా సాగింది ఈ కార్యక్రమంలో స్టీరింగ్ కమిటీ సభ్యులు ఎర్రోళ్ల నర్సింగ్ రావు బుర్కా కృష్ణ ,సంఘ ఆలూరి రామచందర్ ,ఆర్ దయానంద్, అధ్యక్షులు చిర మహేష్ కుమార్ ,కోశాధికారి కే .బాలయ్య ,పి ప్రవీణ్ కుమార్ ,మాణిక్ రాజ్ ,ఎం నర్సింగ్ రావు, సూర్యకుమార్ ,గాలం కృష్ణ, ఎం యాదగిరి, కే గోపాల్, సిపిఐ సభ్యుడు చంద్రయ్య,, మదన్మోహన్ ,ఎం రాజు ,రాచ రవి ,శ్రీధర్, రాము, డి నర్సింగ్ రావు ,బాల నరసింహ, మహిళా నాయకులు శ్రీలత, హేమా వేణి ,అరుణ ,పెంటమ్మ ,వారితో జ్ఞానమాల కార్యక్రమం విజయవంతంగా జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారందరికీ సంఘం తరఫున ధన్యవాదములు తెలిపారు

**కౌకూర్ లో 55 వ వారం జ్ఞానమాల**

ఆదివారం మచ్చ బొల్లారం 133 డివిజన్ కౌకూర్ గ్రామంలో జై భీమ్ సేన ఫైట్ ఫర్ రైట్స్ వారి ఆధ్వర్యంలో 55వ వారం. జ్ఞానమాల కార్యక్రమం నిర్వహించడం జరిగింది.. ఈ యొక్క కార్యక్రమంలో మహిళా నాయకురాలు జక్కుల భాగ్యమ్మ హెచ్ మంగ మహనీయులకు పూలమాలంకరణ చేయగా. దళిత రత్న పోతరాజు శ్రీనివాస్. (జె బి ఎస్) ఉపాధ్యక్షులు గుమ్మడి బాలు నరసింహ. ట్రెజరర్ మేకల రమేష్. పిబీ రాజు. బి కే శర్మ. వై రవి. తుమ్మల నర్సింగ్ రావు. రవి కామ్లే. పిఎస్ దత్తస్వరూప్. మొదలగువారు పాల్గొని మహనీయులకు జై భీమ్ నినాదాలతోఘనంగా నివాళు లర్పించారు

**అంబేద్కర్ స్పూర్తితో హక్కులు సాధించుకొవాలి**

డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.అర్. అంబేద్కర్ స్పూర్తితో రాజ్యాంగ హక్కుల ను సాధించుకొవాలని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన అన్నారు.దళిత బహుజన ఫ్రంట్ అధ్వర్యంలో సితాఫల్ మండి అంబేద్కర్ విగ్రహనికి ఆదివారంనాడు 12 వ వారం జ్ఞాన మాల వేసారు. ఈ సందర్భంగా పులి కల్పన మాట్లాడుతూ రాజ్యాంగ ద్వారా సాధించుకున్న విద్య,ఉపాది హక్కు లను అమలు చెయించుకొవాలన్నారు.ఈ కార్యక్రమం లో డిబిఎఫ్ నాయకులు చీకొటి సుజాత, శశికళ,కవిత,వెంకటమ్మ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు

**మల్కాజ్గిరి చింతల్ బస్తీలో 5 వ వారం జ్ఞానమాల**

జ్ఞానమాల సమర్పించిన మేకల నర్సింగరావు ఎస్సీ వెల్ఫేర్ అసోసియేషన్ మల్కాజ్గిరి శాఖ ఆధ్వర్యంలో ఆదివారం జ్ఞానమాల కార్యక్రమంలో భాగంగా విజయవంతంగా 5 వ వారం చింతల్ బస్తీ, మల్కాజిగిరి లో నిర్వహించారు. ప్రపంచ మేధావి భారతరత్న, భారత రాజ్యాంగ పితామహుడు, బడుగు బలహీన వర్గాల బ్రతుకు ప్రదాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి మరియు మాజీ ఉప ప్రధాని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహానికి జ్ఞానమాల సమర్పించిన పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సంఘం నాయకులు ఉపేందర్, కుమారస్వామి, నర్సింగరావు, చిరంజీవి, కృష్ణ, గణేష్, రామరాజు, మధు, అశోక్ కాంబ్లీ దంపతులు, జయరాం మరియు స్థానిక కాలనీ వాసులు పాల్గొన్నారు

## ఘనంగా శ్రీశ్రీశ్రీ కట్టమైసమ్మ తల్లి శ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి జాతరలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు కొలను హనుమంత్ రెడ్డి



**కుత్బుల్లాపూర్– ఫిబ్రవరి 9:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గంలో సూరారం శ్రీశ్రీశ్రీ కట్టమైసమ్మ తల్లీ శ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లీ జాతర మహోత్సవ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు చేసి నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలతో, సుఖ:సంతోషాలతో ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీసీ ఉపాధ్యక్షులు శ్రావణ్ కుమార్ ముదిరాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు బొంగునూరి కిషోర్ రెడ్డి, సిద్దనోళ్ల సంజీవ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు సంతోష్ ముదిరాజ్, 130 డివిజన్ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, నిఖిల్ రెడ్డి, సురేందర్ రెడ్డి, శ్రీశైలం యాదవ్, కరణ్, హరికిరణ్, భాస్కర్ రెడ్డి, నర్సింహా రెడ్డి, రాజు చారీ, నగేష్ రెడ్డి, తులసి, మౌనిష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం భూమిని కబ్జా చేసే వారిపై చర్యకు డిమాండ్

**కబ్జాదారులకు సహకరిస్తున్న ఎమ్మార్వోను సస్పెండ్ చేయాలి:ఆకుల సతీష్ టీమ్ డిమాండ్**

**కాంగ్రెస్ పాలనలో భూకబ్జాదారులకు హద్దులేదు**

**ప్రభుత్వం భూములను కాపాడడంలో రెవెన్యూ అధికారులు విఫలం: ఆకుల సతీష్**







**కుత్బుల్లాపూర్ – ఫిబ్రవరి9: (నవభూమి ప్రతినిధి)** సర్వేనెంబర్ 233/21 నిజాంపేట్ ప్రభుత్వ భూమికి రెవెన్యూ ఎన్ఓసి స్కెచ్ ప్లాన్ లేకుండా వెయ్యి గజాల స్థలం కబ్జా చేసుకుని అనుమతులు లేకుండా కాంపౌండ్ వాల్ నిర్మాణం పై అడిషనల్ కలెక్టర్ ఆర్డిఓ స్పందించి ఆర్ఐ పంపించిన అనుమతి పత్రాలు చూపించండి కబ్జాదారులు ఎమ్మార్వో చెప్తానే పని ఆపుతామని, డాక్యుమెంట్లో ఎమ్మార్వోకి ఇచ్చినమని దబాయిస్తున్నారంటే కారణం ఎమ్మార్వో ఫోన్లో అందుబాటులోకి రాకుండా పోవడమే. పైగా ఎమ్మార్వో అండ చూసుకొని రెచ్చిపోతున్న కబ్జాదారులు. ఇదేనా ప్రభుత్వ భూములను పట్టపగలే కబ్జా చేసుకుంటుంటే పాడాల్సిన ఎమ్మార్వో అని అందుబాటులోకి రాకుండా ఫోన్ ఎత్తకుండా సహకరిస్తున్నారు.. కాంగ్రెస్ పాలనలో ఇదేనా ప్రభుత్వం కాపాడడం. కబ్జా దారులను సహకరిస్తున్న ఎమ్మార్వో ను వదిలే ప్రసక్తే లేదు అని ఆకుల సతీష్ మరియు కాలనీ ప్రజలు పేర్కొన్నారు. అంతేకాకుండా రేపు ప్రజావాణిలో కబ్జాదారులకు సహకరిస్తూ చర్యలు తీసుకొని ఎమ్మార్వో ని సస్పెండ్ చేయాలని కబ్జాదారులపై క్రిమినల్ కేసు నమోదు చేయాలని ఫిర్యాదు చేస్తామని చెప్పారు

## రాందేవ్ రావు హాస్పిటల్‌లో నిర్వహించిన
# మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన

- రాందేవ్ రావు హాస్పిటల్ సమాజానికి సేవ చేయడానికి ఎప్పుడు ముందుంటుంది
- ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించిన ప్రముఖ రేఖి థెరపీ గ్రాండ్ మాస్టర్ లక్ష్మి కమలాకర్







**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 09, (నవభూమి ప్రతినిధి) :** కూకట్ పల్లి రాందేవ్ రావు హాస్పిటల్ ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన మెగా వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. రాందేవ్ రావు హాస్పిటల్ సమాజానికి సేవ చేయడానికి ఎప్పుడు ముందుంటుందని నిర్వాహకులు స్పష్టం చేశారు. ఈ మెగా వైద్య శిబిరం లో సుమారు 400 మంది మెడ, వెన్నునొప్పి సమస్యలతో బాధపడుతున్న వారు హాజరయ్యారు. వారికి ఎంఆర్ ఐ, సీటీ, ఇతర రక్త పరీక్షలు ఉచితంగా చేశారు. ఈ క్యాంపు ను ప్రముఖ రేఖి థెరపీ గ్రాండ్ మాస్టర్ లక్ష్మి కమలాకర్ చేత క్యాంపు ను ప్రారంభించారు. ఈ క్యాంపు రాందేవ్ రావు మెడికల్ డైరెక్టర్ డాక్టర్ కె. కమలాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ స్పైన్ క్యాంపు నందు డాక్టర్ హిమాన్షు ఆర్ ప్రసాద్ లు పాల్గొన్నారు. వెన్నుపూస సమస్యలతో బాధపడుతున్న రోగులకు ప్రత్యేకమైన చికిత్సను, వైద్య సలహాలను వారు అందించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేద ప్రజలకు వైద్య సేవలను మరింత అందుబాటులో తీసుకురావడం కోసం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం విజయవంతం అయ్యిందని తెలియజేయడానికి సంతోషిస్తున్నామన్నారు. రాందేవ్ రావు ఆసుపత్రి యాజమాన్యం తరుపున వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ క్యాంపు లో డాక్టర్ రాజేష్ సుంకర (ఆర్థోపెడిషన్ ), డాక్టర్ పవన్ (ఫిజియోథెరపిస్ట్),డాక్టర్ మని కుమార్, డాక్టర్ జుబేర్, డాక్టర్ సత్యనారాయణ, భవానంద్ (ఓ టీ టెక్నీషియన్ ), అడ్మిన్ మేనేజర్స్, విక్రందేవ్ రావు, మీరా రావ్, అపర్ణ రావ్, ప్రశాంత్ రెడ్డి, హాస్పిటల్ సిబ్బంది, కంపెనీ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పాపిరెడ్డి నగర్ కాలనీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలి

- పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ
- పాపిరెడ్డి నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు ఊట్ల చంద్రారెడ్డికి అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే





**కూకట్‌పల్లి, ఫిబ్రవరి 09, (నవభూమి ప్రతినిధి) :** పాపిరెడ్డి నగర్ కాలనీ అభివృద్ధికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పీఏసీ చైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ అన్నారు. కూకట్ పల్లి డివిజన్ పరిధిలోని పాపిరెడ్డి నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ కు నూతనంగా ఎన్నుకోబడిన కాలనీ అధ్యక్షులు ఊట్ల చంద్రారెడ్డి ఆదివారం పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఉట్ల చంద్రారెడ్డి ని శాలువాతో సన్మానించి, అభినందించారు. అనంతరం ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానన్నారు. కాలనీ అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లవేళలా ఉంటాయన్నారు. నూతనంగా ఎన్నుకోబడిన ప్రెసిడెంట్ కాలనీ వాసులందరికి ఎల్లవేళాలో అందుబాటులో ఉంటూ కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ప్రతి ఒక్కరు సమిష్టిగా కలిసి కాలనీ అభివృద్ధి కి పాటుపడాలని ఒక ఆదర్శవంతమైన కాలనీ గా తీర్చిదిద్దే క్రమం లో ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. పాపిరెడ్డి నగర్ కాలనీ లో అన్ని రకాల మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తానని, అసంపూర్తిగా మిగిలిపోయిన పెండింగ్ పనులు త్వరలోనే పూర్తి చేస్తానన్నారు. కాలనీ అసోసియేషన్ భాగస్వామ్యం తో అన్ని రంగాలలో అభివృద్ధి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పాపిరెడ్డి నగర కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామదేవతల ప్రతిష్టాపనతో ఆధ్యాత్మిక వాతావరణం

**బాలానగర్ నవభూమి ప్రతినిధి :** గ్రామీణ ప్రాంతాలలో గ్రామ దేవతల విగ్రహాలను ప్రతిష్టించడం ద్వారా ఆధ్యాత్మిక వాతావరణ నెలకుంటుందని, ప్రజలందరికీ శుభం కలుగుతుందని మహబూబ్నగర్ ఎమ్మెల్సీ నాగర్కుంట నవీన్ కుమార్ రెడ్డి అభిప్రాయపడ్డారు. ఆదివారం ఈ మేరకు కందివనం గ్రామంలో మైసమ్మ బొడ్రాయి విగ్రహాల ప్రతిష్టాపన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతూ.. గ్రామంలోని ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే, గ్రామంలో రైతుల పంటలు సమృద్ధిగా పండాలంటే అరిష్టం దాపురించకుండా ఉండాలంటే గ్రామ దేవతల విగ్రహాల బొడ్రాయి ప్రతిష్ట ఎంతో అవసరం అని అన్నారు. అంకురార్పణ, పంచామృత అభిషేకాలు, మహాస్నపనం ధాన్యాధివాసం, పూజా కార్యక్రమాల్లో నవీన్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శివజ్యోతి, పార్టీ ప్రెసిడెంట్ శంకరయ్య గౌడ్, జనార్ధన్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు అప్రము నాయక్, శివశంకర్, రమేష్ ముదిరాజ్, ఆంజనేయులు, పెంటయ్య, వెంకట్ రెడ్డి, దానని రాజు, వెంకటేష్, రాజు, నాగరాజు, రవి కుమార్, కృష్ణ రెడ్డి, అనుమరి రాజు, సుధీర్, మధు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు

## మెట్టికానిగూడ మల్లిఖార్జున స్వామి జాతరకు ఎమ్మెల్యేలు మల్లారెడ్డి, శ్రీనివాస్ యాదవ్, రాజశేఖర్ రెడ్డికి ఆహ్వానం







**కుత్బుల్లాపూర్–నవభూమి:** ఈనెల 15న గాజులు రామరం మెట్టికాని గూడెంలో జరుగనున్న మల్లిఖార్జున స్వామి జాతరకు రావాలని ఎమ్మె ల్యేలు మాల్లారేడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్, రాజశేఖర్ రెడ్డి ని కలిసి జాతరకు రావాలని ఆహ్వానించిన శ్రీనివాస్ యాదవ్,సమ్మయ్య తదితరులు.

## సూరారం కట్ట మైసమ్మ అమ్మవారి దర్శించుకున్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నేత శంభీపూర్ క్రిష్ణ

**కుత్బుల్లాపూర్ ఫిబ్రవరి 9:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం సూరారం లోని అంగరంగ వైభవంగా జరుగుతున్న కట్ట మైసమ్మ అమ్మవారి జాతర మహొూత్సవ సందర్భంగా అమ్మవారిని దర్శించుకున్న మాజీ కౌన్సిలర్ శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ కట్ట మైసమ్మ అమ్మవారి జాతర మహొూత్సవ కార్యక్రమంలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో దుండిగల్ బీఆర్ఎస్ పార్టీ జనరల్ సెక్రటరీ కొల్తూర్ మల్లేష్ ముదిరాజ్, పీఏసీఎస్ డైరెక్టర్ అర్కల జీతయ్య, స్థానిక నాయకులు, నాయకులు వరాల రాజు, రాఘవ రెడ్డి, గాలి అనిల్, సురేష్, ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## మెహదీపట్నం హుమాయున్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో భూ వివాదం: ఇరువర్గాల మధ్య ఘర్షణ

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, నవభూమి ప్రతినిధి** మెహదీపట్నం హుమాయున్ నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో భూ వివాదం కి సంబంధించి ఇరువర్గాల మధ్య ఘర్షణ, టోలిచౌకీ లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసే అక్తర్ గోల్కొండ ప్రాంతానికి చెందిన షకిల్ మధ్యలో భూ వివాదం రాత్రి 11:30 ప్రాంతంలో షకీల్ కొంతమంది వ్యక్తులను తీసుకొని టోలిచౌకి లో గల అక్తర్ ఇంటికి వచ్చి గొడవ చేసినట్లుగా సమాచారం అందిందని డీఐ బాలకృష్ణ తెలియజేశారు, డిఐ బాలకృష్ణ మాట్లాడుతూ మాకు అందిన సమాచారంతో సంఘటితనానికి చేరుకొని ప్రైమరీ ఎంక్వయిరీ చేయగా ఇక్కడ ఇరు వర్గాల మధ్య ఘర్షణ తప్ప గన్ ఫైర్ జరిగినట్టు ఎలాంటి ఆనవాలు లేవని తెలియజేశారు, రియల్ ఎస్టేట్ వ్యాపారి చేసే అక్తర్ ఇంటికి వెళ్లి అక్తర్ వద్ద ఉన్నటువంటి లైసెన్సులు తుపాకీ తీసుకొని పార్షిలించినమని అక్కడ ఎటు వంటి ఫైర్ ఓపెన్ అయినట్టు అనావల్లు లేవని డిఐ బాలకృష్ణా అన్నారు ఇరువర్గాలు కూడా పోలీస్ స్టేషన్ లో ఎలాంటి ఫిర్యాదు చేయలేదని అన్నారు ఈరోజు జరిగినటువంటి సంఘటనపై విచారణ జరిపి సంఘటనలో పాల్గొన్న వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు

## సంక్షేమం, అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి: ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు





**కుత్బుల్లాపూర్ – ఫిబ్రవరి 9:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ శంభీపూర్ లోని కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి చెందిన పలువురు ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు,ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు గారిని కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసారు ఈ సందర్భంగా పలు సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. వారు సానుకూలంగా స్పందించి ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని తెలిపారు. సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అదేవిధంగా పలు శుభకార్యాల వేడుకల్లో పలు జాతర మహొూత్సవ కార్యక్రమాలలో పాల్గొనాలని ఆహ్వాన పత్రికలను అందజేశారు

## శ్రీ శ్రీ కట్టమైసమ్మ జాతరలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్– ఫిబ్రవరి ,9:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం పరిధిలోని సూరారంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ శ్రీ శ్రీ కట్టమైసమ్మదేవిజాతరలోపాల్గొన్నారు..నంతరం వేదపండితుల ఆశీర్వచనల మధ్య అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ శ్రీ శ్రీ కట్టమైసమ్మ తల్లి ఆశీస్సులు ఎల్లవేళలా ప్రజలందరిపై ఉండాలని కోరారు. అమ్మవారి జాతరలో భక్తులు అధిక సంఖ్యలలో రావడం చూస్తుంటే చాలా సంతోషంగా ఉందన్నారు.. రానున్న రోజుల్లో గుడి అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.. ఈ కార్యక్రమంలో మన్నె ప్రసాద్, నేమురీరి రమేష్ గౌడ్, మహేష్,మల్లేష్ యాదవ్, గోపాల్,చౌడ శ్రీనివాస్,కూన రఘు గౌడ్, ప్రభాకర్ రెడ్డి, నాగిళ్ళ శ్రీనివాస్, చంద్రయ్య, ఉల్పి శామ్,మోటే శ్రీనివాస్,రమేష్ మంజుల్కర్, పులి సందీప్ గౌడ్, ఆరవ వెంకట్ మొహమ్మద్ షాకీర్, గుమస్తా మధు, సుజీత్ రెడ్డి గార్లతో పాటు పాల్గొన్నారు





## సూరారం కట్ట మైసమ్మ అమ్మవారి జాతరలో పాల్గొన్న ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు





**కుత్బుల్లాపూర్ – ఫిబ్రవరి 9:(నవభూమి ప్రతినిధి)** నియోజకవర్గం సూరారంలోని అంగరంగ వైభవంగా జరుగుతున్న కట్ట మైసమ్మ అమ్మవారి జాతర మహొూత్సవ కార్యక్రమంలో పాల్గొన్న మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎమ్మెల్సీ, శంభీపూర్ రాజు ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వారు మాట్లాడుతూ కట్ట మైసమ్మ అమ్మవారి జాతరలో పాల్గొనడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ సురేష్ రెడ్డి, సీనియర్ నాయకులు వరాల వినోద్, జిన్నారం వెంకటేష్ గౌడ్, పోలీస్ గోవింద్ రెడ్డి, సాయి కిరణ్ రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు స్థానిక నాయకులు పాల్గొన్నారు

## ప్రపంచంలో మానవ జీవితం ఉత్కృష్టం.. మోక్ష మార్గానికి పరాక్రమం

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, నవభూమి ప్రతినిధి–** ప్రపంచంలో మానవ జీవితం ఉత్కృష్టమైనదని మోక్ష మార్గానికి పరాక్రమం అద్భుతమని శరణ్య బీద వ్యాసు పీఠాధిపతి అనిల్ కుమార్ శాస్త్రి గురూజీ తెలిపారు ధరణి నమ్మి శరణ్య పరాక్రమ మహొూత్సవం పనులు పాల్గొనేందుకు తెలంగాణ ముఖ్యమంత్రి రెడ్డి ఆహ్వానించేందుకు హైదరాబాద్ రావడం జరిగిందని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మార్చి ఒకటి నుండి మార్చి 13వ తేదీ వరకు నైమిశారణ్య కార్యక్రమం జరుగుతుందని తెలిపారు ఈ కార్యక్రమంలో లక్షల భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని మోక్ష పుణ్య ప్రాప్తి పొందాలని అనిల్ కుమార్ శాస్త్రి గురూజీ తెలిపారు పరిశ్రమల మహొూత్సవ ప్రతిరోజు ఉదయం 7 గంటలకు ప్రారంభమైతుందని నాలుగు గంటలకు ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసే పరిస్థితి గుడారాలకు చేరుకుంటారని భక్తులకు బోలుడు వాహనాలు ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు వసతి భోజన సదుపాయాలతో పాటు సాయంత్రం నుంచి భక్తి భావన భక్తి కీర్తనలు భజనలు ప్రవచనాలు సాంస్క కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేసినట్లు కన్వీనర్ రంజిత్ కుమార్ దీక్షిత్ తెలిపారు

## రీ సర్వే నిర్వహించి పద్మశాలిల లెక్కలను పక్కాగా తేల్చండి

### - రాష్ట్ర పద్మశాలి సంఘం డిమాండ్


**హైదరాబాద్, ఫిబ్రవరి 9,నవభూమి ప్రతినిధి–** రీ సర్వే నిర్వహించి పద్మశాలిల లెక్కలను పక్కాగా తేల్చాలని తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అధ్యక్షులు వీ రాజకుమార్ మాట్లాడారు. ప్రభుత్వం చూపిన తమ సామాజిక వర్గ లెక్కలు వాస్తవానికి విరుద్ధంగా ఉన్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర మొత్తం పద్మశాలీలు కేవలం 11 లక్షల మాత్రమే ఉన్నారని చెప్పడం విడ్డూరం అని మండిపడ్డారు. సుమారు 30 లక్షల పైచిలుకు పద్మశాలీల జనాభా ఉంటుందని అన్నారు. వీటిని ప్రాతిపదికగా తీసుకుంటే రాబోవు 10 సంవత్సరాలు తమకు అన్ని రంగాలలో తీరని అన్యాయం జరుగుతుందని విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వం స్పందించకుంటే తమ సామాజిక వర్గ ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు






# శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న బండి రమేష్







**కూకట్ పల్లి, ఫిబ్రవరి 09, (నవభూమి ప్రతినిధి) :** కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ వివాహ వార్షికోత్సవం సందర్భంగా ఆదివారం తిరుమల తిరుపతి శ్రీ వెంకటేశ్వర స్వామి వారిని దర్శించుకుని పలు సేవల్లో పాల్గొన్నారు. ముందుగా కుటుంబ సమేతంగా స్వామి వారి సుప్రభాత సేవలో పాల్గొన్నారు. అనంతరం స్వామివారి కళ్యాణం నిర్వహించారు .ఈ సందర్భంగా బండి రమేష్ కి పార్టీ కార్యకర్తల నుంచి అభిమానుల నుంచి పెద్ద ఎత్తున శుభాకాంక్షలు తెలియజేశారు

# కులగణన సర్వే నివేదికలో బీసీలకు అన్యాయం

**హైదరాబాద్, ఫిబ్రవరి 9, నవభూమి ప్రతినిధి-** కులగణన సర్వే నివేదికలో బీసీల జనాభాను ప్రభుత్వం తక్కువ చేసి చూపడం పట్ల నిరసన వ్యక్తం చేస్తూ బీఆర్ఎస్ కు చెందిన బీసీ ప్రముఖులు,నాయకులు హైదరాబాద్ తెలంగాణ భవన్ లో ఆదివారం సమావేశమయ్యారు.ఈ కీలక సమావేశానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే.టీ.రామారావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సమావేశం అనంతరం విలేకరులతో కేటీఆర్ మాట్లాడిన సందర్భంగా ఎంపీ రవిచంద్ర, శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ ప్రకాష్ ముదిరాజ్,మాజీ ఛైర్మన్ స్వామిగౌడ్, మండలిలో బీఆర్ఎస్ పక్ష నేత మధుసూదనాచారి,మాజీ మంత్రులు కమలాకర్, శ్రీనివాస్ గౌడ్,జోగు రామన్న, శ్రీనివాస్ యాదవ్, పొన్నాల లక్ష్మయ్య తదితరులు శాసనమండలి మాజీ ఛైర్మన్ స్వామిగౌడ్, డిప్యూటీ ఛైర్మన్ బండా ప్రకాష్,మండలిలో ప్రతిపక్ష నేత మధుసూదనాచారి, మాజీ మంత్రులు గంగుల, తలసాని, శ్రీనివాస్ గౌడ్, జోగు రామన్న తదితర ప్రముఖులతో కలిసి ఉన్నారు



# ప్రజలు, జర్నలిస్టుల ఆరోగ్యం విషయంలో రాజీపడేది లేదు

## కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 09, (నవభూమి ప్రతినిధి) :** ప్రజలు, జర్నలిస్టుల ఆరోగ్యం విషయంలో రాజీ పడేది లేదని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు ఎదుర్కోంటున్న సమస్యలను పరిష్కరిస్తామన్నారు. హెల్త్ కార్డులపై త్వరలో ఆరోగ్యశ్రీ ట్రస్ట్ అధికారులతో సమీక్ష నిర్వహిస్తామన్నారు. ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.10 లక్షలకు పెంచామన్నారు. త్వరలో ఆరోగ్యశ్రీ అధికారులతో జర్నలిస్టుల విషయమై సమీక్ష చేసి నిర్ణయం తీసుకుంటామన్నారు

# క్రీడా ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలి

## ప్రిన్సిపాల్ డాక్టర్ జి.వి నర్సింహా రెడ్డి

## సంత్ శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వారోత్సవాల సందర్భంగా వాల్ పోస్టర్ ఆవిష్కరించిన ప్రిన్సిపాల్ నర్సింహారెడ్డి



**కూకట్ పల్లి, ఫిబ్రవరి 09, (నవభూమి ప్రతినిధి) :** ఈ నెల13 నుంచి జేఎన్టీయూహెచ్ విశ్వవిద్యాలయం లో ప్రారంభం కానున్న క్రీడా ఉత్సవాలను ఘనంగా జరుపుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ జి.వి నర్సింహా రెడ్డి అన్నారు. బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి వారోత్సవాల సందర్భంగా ఆదివారం ఆయనతో పాటు జగిత్యాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి.ప్రభాకర్, అడ్మిషన్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎల్. సైదా నాయక్ చేతుల మీదిగా పోస్టర్ ను ఆవిష్కరించారు. సంత్ శ్రీ శ్రీ సేవాలాల్ 286 వ జయంతిని విశ్వవిద్యాలయంలో ఈ నెల 20న నిర్వహించాలని నిర్ణయించారన్నారు. ఈ కార్యక్రమంలో బంజారా విద్యార్థి సంఘం చైర్మన్ ధారావత్ నరేందర్ నాయక్, వ్యవస్థాపకులు భూక్యా రాజ్ కుమార్, పూర్వ అధ్యక్షులు లకావత్ భానుప్రకాష్ నాయక్, జేఎన్టీయూ హెచ్ బంజారా విద్యార్థి సంఘం అధ్యక్షులు ధారావత్ వినోద్ నాయక్, వర్కింగ్ ప్రెసిడెంట్ బానోత్ ఆకాశ్ నాయక్, స్టూడెంట్స్ కోఆర్డినేటర్స్ శశి కుమార్, సింహాద్రి, విష్ణు, మోహిత్, ప్రణీత, అనుష, లైలా, సంధ్య, వైశాలి తదితరులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో గుర్తింపు.. సేవకు పట్టాభిషేకం



**హైదరాబాద్, ఫిబ్రవరి 9, నవభూమి ప్రతినిధి-** తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ ఆధ్వర్యంలో జాతీయ స్థాయిలో గుర్తింపుకి సేవకు పట్టాభిషేకం చేసి నేడు త్యాగరాయ గాన సభ చిక్కడిపల్లి, హైదరాబాద్ లో నిర్వహించిన పురస్కారల ప్రధానోస్తవంలో భాగంగా వికారాబాద్ జిల్లా, బంట్వారం మండలం, బోపునారం గ్రామానికి చెందిన ప్రజా జానపద గాయకుడు డా,, సలాఉద్దీన్(సలీం) అబ్దుల్ కలాం ఆశయాలను ముందుకు తీసుకెంత్తు ఎన్నో వేలమంది విద్యార్థులకు జీవిత లక్ష్యాన్ని ఏర్పరచుకునే విధంగా ఎన్నో మోటివేషనల్ తరగతుల నిర్వహించి తెలుగు రాష్ట్రాలు తెలంగాణ ఆంధ్రప్రదేశ్ పాఠశాలల్లో కళాశాలలో విద్యార్థులకు తీర్చిదిద్దడంలో తన వంతు కృషి చేసినందుకు సలీం కి డా,,ఏపీజే అబ్దుల్ కలాం అచీవ్మెంట్ పురస్కారనీకి ఎంపిక చేసి గౌరవ బీజేపీ బీజేవైఎమ్ రాష్ట్ర అధ్యక్షులు సామెల్ గౌరవ పెద్దల చేతుల మీదుగా పూరిస్కారన్ని అందించడం జరిగింది.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన అంతర్జాతీయ తెలుగు కళా రత్నాలు సాంస్కృతిక సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ యువి రత్నం ధనరాజ్ ఉషారాణి మేడం ఈ పురస్కారానికి ఎంపికైనందుకు ధన్యవాదాలు తెలియజేశారు.సలీం కి ప్రముఖులు అభిమానులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# శారీ ఫంక్షన్‌లో పాల్గొన్న వేద సాయి చందు రజిని



**బాలానగర్ నవభూమి ప్రతినిధి :** బిఆర్ఎస్ పార్టీ నాయకులు మల్లెపాగ యాదయ్య, పల్లె రవి కూతుర్ల శారీ ఫంక్షన్ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మాజీ గిడ్డంగుల సంస్థ చైర్మన్ వేద సాయిచంద్ రజిని ఆదివారం పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. పార్టీ నాయకులను, కార్యకర్తలను ఆప్యాయంగా పలకరించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం సోషల్ మీడియా కన్వీనర్ విజయ్ కుమార్, పార్టీ యువత మండల అధ్యక్షులు బంగారి వెంకటేష్, పార్టీ ఉపధ్యక్షులు రచమళ్ళ యాదగిరి, బీఎస్పీ మండల అధ్యక్షులు కాకర్జలా యాదగిరి, బీజేపీ జిల్లా నాయకులు పల్లె శేఖర్, రాష్ట్ర ఉప సర్పంచ్ లా సంగం మాజీ ప్రధాన కార్యదర్శి రాజు నాయక్, నాయకులు బీమగాళ్ల నర్సిములు, వస్పూలా కృష్ణయ్య, పి నర్సిములు, లీడర్ శ్రీనివాస్, జంగయ్య, మండల అధ్యక్షులు నరిగే యాదయ్య, బాలానగర్ మండల అధ్యక్షులు అరెళ్ల యాదయ్య, విష్ణు నాయకులు జంగయ్య, రాజు నాయక్, బీమగాళ్ల రాజు తదితరులు పాల్గొన్నారు

# క్రీడాకారులకు ట్రోఫీని అందజేసిన ఎమ్మెల్యే తల్లి శశికళ రెడ్డి

**బాలానగర్ నవభూమి ప్రతినిధి :** గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువతాల్లో క్రీడ నైపుణ్యాన్ని పెంపొందించుకొని జాతీయస్థాయిలో, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి తల్లి శశికళ రెడ్డి పిలుపునిచ్చారు. ఆదివారం బాలానగర్ మండల కేంద్రంలో నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్ ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై గెలుపొందిన టీం లకు ట్రోఫీలను అందజేశారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రోత్సాహక బహుమతులు అందజేసి ప్రశంసించారు. ఇలాంటి క్రీడలను నిర్వహించడం ద్వారా స్నేహభావ వాతావరణం నెలకొంటుందని, అందుకు సహకరించిన నిర్వాహకులను ఆమె ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకర్ నాయక్, వెంకట్ రెడ్డి, హరి సింగ్, రఫిక్, బద్రు నాయక్, గోపి నాయక్, మోహన్ నాయక్, బాలు నాయక్, మెడికల్ శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి

## ■ కార్యకర్తల వీడియో కాన్ఫరెన్స్‌లో ఎంపీ డీకే అరుణ

**బాలానగర్ నవభూమి ప్రతినిధి :** గ్రామీణ ప్రాంతాలలో మౌలిక సదుపాయాల కల్పన కోసం తనవంతు కృషి చేస్తానని మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యులు డీకే అరుణ హామీ ఇచ్చారు. కేంద్ర ప్రభుత్వం పథకంలో భాగంగా ఎంపి నిధులద్వారా ప్రతి గ్రామంలోని దళితవాడలో, గిరిజన తండాల్లో ఐమాక్స్ లైట్లు వేయించాలని ఎంపీ డీకే అరుణను కోరడం జరిగిందని మాజీ సర్పంచ్, బీజేపీ జడ్చర్ల అసెంబ్లీ కన్వీనర్ పులమోని నర్సింహులు పేర్కొన్నారు. ఆదివారం సాయంత్రం 5:00 గంటలకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా డికె అరుణ మహబూబ్ నగర్ మండలం కోడూరు గ్రామంలో లైట్లు ప్రారంభించి కార్యకర్తలను ఉద్దేశించి వారు మాట్లాడారని తెలిపారు. రానున్న రోజులలో కార్యకర్తలకు అండగా ఉంటు గ్రామాలలో అభివృది కార్యక్రమాలు చేస్తాను అని హామీ ఇచ్చినట్లు తెలిపారు. త్వరలో ఎలక్షన్స్ కోడ్ రానున్న కారణంగా ముందుగా బాలానగర్ మండలంలోని సూరారం గ్రామంలో ఐమాక్స్ ఫ్లాడ్ లైట్లు వేయాలని వారు తెలియజేశారు. సూరారం గ్రామంలో కొత్త సూరారం కాలనీలో గత రెండు రోజుల క్రితం ఐమాక్స్ ఫ్లాడ్ లైట్లు బిగించడం జరిగిందని, ఇందులో భాగంగా సూరారం లో జరిగిన ఐమాక్స్ ఫ్లాడ్ లైట్ల ప్రారంభోత్సవంలో జిల్లా బీజేపీ నాయకులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యక్షులు రాపోతుల శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ముచ్చర్ల కృష్ణయ్య, జడ్చర్ల అసెంబ్లీ కన్వీనర్ మాజీ సర్పంచ్ పులమోని నర్సింహులు పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో బాలానగర్ మండల బీజేపీ అధ్యక్షులు పానుగంటి శ్రీశైలం, తదితరులు పాల్గొన్నారు